RNI NO:APTEL /2023/90201

రాజధాని వాయిస్

తెలుగు దినపత్రిక

web : www.rajadhanivoice.in   rajadhanivoicedaily@gmail.com

రాజధాని వాయిస్ TELUGU DAILY

విలేఖరులు కావలెను

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కొనసాగుటకు
గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు
నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు
మండలాల వారిగా విలేఖరులు కావవలెను
ఆసక్తి గలవారు సంప్రదించగలరు.
9030343195
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సంపుటి : 02 | సంచిక : 340 | 31 శనివారం అక్టోబరు 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

ఏపీకి రెండు కేంద్ర బృందాలు

తుపాను నష్టం, కరవు పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలన

అమరావతి, అక్టోబర్ 30 రాజధాని వాయిస్ : అర్నబ్ తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నెలకొన్న కరవు పరిస్థితులను పరిశీలించేందుకు రెండు వేర్వేరు కేంద్ర బృందాలు రాష్ట్రానికి రానున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (APSDMA) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ శుక్రవారం వెల్లడించారు. కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం అక్టోబర్ 31, నవంబర్ 1 తేదీల్లో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనుంది. తొలుత రియల్‌టైమ్ గవర్నెన్స్ (RTGS) కేంద్రంలో తుపాను సమయంలో చేపట్టిన సహాయక చర్యలు, జరిగిన నష్టంపై అధికారులు కేంద్ర బృందానికి వివరించనున్నారు. అనంతరం బృందం రెండుగా విడిపోయి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టనుంది. ఒక బృందం కోనసీమ, కాకినాడ జిల్లాల్లో, మరో బృందం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేయనుంది. అనంతరం నవంబర్ 2న ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర బృందం సమావేశం కానుంది.

కరవుపై మరో కేంద్ర బృందం

2026 ఖరీఫ్ సీజన్‌లో నెలకొన్న కరవు పరిస్థితులను అంచనా వేసేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ చిన్మయ్ గోట్మారే నేతృత్వంలోని పది మంది సభ్యుల బృందం నవంబర్ 2, 3 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనుంది. ఈ బృందం శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించి రైతులు, అధికారులతో మాట్లాడనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 283 మండలాలను తీవ్ర కరవు, 105 మండలాలను మధ్యస్థ కరవు ప్రాంతాలుగా ప్రకటించింది. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఈ బృందం నవంబర్ 4న ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం కానుంది. తుపాను నష్టం అంచనా బృందానికి కేంద్ర హోంశాఖ, వ్యవసాయం, జలశక్తి, ఆర్థిక, రోడ్డు రవాణా, గ్రామీణాభివృద్ధి, విద్యుత్ శాఖలతో పాటు ఇస్రోకు చెందిన అధికారులు సభ్యులుగా ఉన్నారు. కరవు అధ్యయన బృందంలో వ్యవసాయం, ఆర్థికం, గ్రామీణాభివృద్ధి, నీతి ఆయోగ్, పశుసంవర్ధక, ప్రజా పంపిణీ శాఖలకు చెందిన అధికారులు ఉన్నారు.

స్థానిక ఎన్నికలు..
ఎస్ఈసీ కీలక నిర్ణయం

అమరావతి, అక్టోబర్ 30 రాజధాని వాయిస్ :: స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. అభ్యర్థుల నామినేషన్ పత్రాలు, అఫిడవిట్లను ఎస్ఈసీ వెబ్‌సైట్‌లో ఉంచాలని నిర్ణయించింది. ఈ మేరకు హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ పత్రాలు, అఫిడవిట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన శివకార్తీక్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. అభ్యర్థుల నామినేషన్లు, అఫిడవిట్లు ఆన్‌లైన్‌లో ఉంచుతామని ఉన్నత న్యాయస్థానానికి ఎస్ఈసీ తెలిపింది. సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసినట్లు హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది.

దేశం సంక్షోభంలో ఉంటే.. వారు సంతోషిస్తారు

– విపక్షాలపై మోదీ ఆగ్రహం

ఇరాన్ యుద్ధంతో అంతర్జాతీయంగా సంక్షోభం నెలకొన్న సమయంలో దేశంలో విపక్షాలు వదంతులు వ్యాప్తి చేస్తున్నాయని ప్రధాని నరేంద్రమోదీ ధ్వజమెత్తారు. ప్రజల్లో భయాందోళన సృష్టించేందుకు వారు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గుజరాత్‌లోని బనస్కాంతలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. పీఎం కిసాన్ 24వ విడత నిధులను విడుదల చేసిన సందర్భంగా ప్రతిపక్ష పార్టీల చర్యలను ఖండించారు."దేశంలో ప్రజలంతా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుంటే.. కొన్ని రాజకీయ వర్గాలు దేశ ప్రగతి పట్ల అసంతృప్తిగా ఉన్నాయి. దేశం ఇబ్బందుల్లో పడాలని వారు కోరుకుంటున్నారు. గల్ఫ్ ఉద్రిక్తతల (Iran War) కారణంగా అనిశ్చిత పరిస్థితులుంటే.. ఎరువులు, గ్యాస్ కొరత గురించి వదంతులు వ్యాప్తిచేస్తున్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించి.. మోదీని దెబ్బతీయాలన్నది వారి ప్లాన్. దేశం కష్టాల్లో ఉండాలని కోరుకునే వీరు.. సంక్షోభ సమయాల్లో సంతోషిస్తారు" అని విపక్షాలపై మోదీ (PM Modi) మండిపడ్డారు. రైతులకు అండగా ఉంటామని గతంలో ఇచ్చిన హామీకి తగ్గట్టే తమ ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయని ప్రధాని ఈ సందర్భంగా చెప్పారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు పెరిగినా ఆ భారాన్ని రైతులపై పడనివ్వడం లేదని గుర్తు చేశారు.

పీఎం కిసాన్ నిధుల జమ..
ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకంలో భాగంగా 24వ విడతలో సుమారు రూ.19వేల కోట్లను ప్రధాని మోదీ నేడు విడుదల చేశారు (24th instalment of PM-KISAN). ఆ నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. దీని కింద దేశవ్యాప్తంగా 9.34 కోట్లమంది రైతులు లబ్ధిపొందారు.

తుపాను బాధితుల కష్టం తెలుసు..
ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం: సీఎం చంద్రబాబు భరోసా

అమరావతి, రాజధాని వాయిస్ :'అర్నబ్' తుపాను సృష్టించిన బీభత్సం వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, బాధితులకు పూర్తి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. నీట మునిగిన పంటలతో కన్నీరు పెడుతున్న రైతులు, తీవ్ర నష్టాలను ఎదుర్కొన్న కొబ్బరి రైతులు, జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన చేపట్టి, వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, బాధితుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు చేపట్టిన పర్యటనలో భాగంగా, రెండో రోజైన శుక్రవారం ఆయన పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు.

పంటల బీమాతోనే రైతుకు ధీమా

నరసాపురం మండలం కొత్త నవరసపురంలో నీట మునిగిన వరి పంట పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టంపై ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేసి - మిగతా 2లో..

ఏపీలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ముగిసిన ప్రచారం

అమరావతి, రాజధాని వాయిస్ : ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేష న్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు జరగనున్న ఎన్నికల ప్రచారానికి శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు తెరపడింది. గత కొన్ని రోజులుగా హోరాహోరీగా సాగిన ప్రచార కార్యక్రమాలు, మైకుల హోరు, ర్యాలీలు, బహిరంగ సభలు ముగిశాయి. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్‌కు 48 గంటల ముందు ప్రచారాన్ని నిలిపివేశారు. నవంబర్ 1వ తేదీన పోలింగ్ జరగనుండటంతో అభ్యర్థులు, రాజకీయ పార్టీలు చివరి రోజు వరకు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నించాయి. ప్రచారం ముగియడంతో ఇక అభ్యర్థులు ఇంటింటి సంప్రదింపులు, ఓటర్లను కలుసుకునే కార్యక్రమాలపై దృష్టి సారించనున్నారు. ఈ ఎన్నికల్లో అధికార తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమికి చెందిన అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా 17 మున్సిపల్ చైర్మన్ పదవులను ఏకగ్రీవంగా దక్కించుకున్నట్లు సమాచారం. ఇందులో తెలుగుదేశం పార్టీకి 15, జనసేన, భారతీయ జనతా పార్టీలకు ఒక్కో స్థానం చొప్పున దక్కాయి. ముఖ్యంగా వైఎస్సార్ కడప జిల్లాలో ఆరు పట్టణ స్థానిక సంస్థల చైర్మన్ పదవులు ఏకగ్రీవం కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. పోటీ లేకుండా అభ్యర్థులు ఎన్నికైన ప్రాంతాల్లో ఇప్పటికే ఫలితాలు ఖరారయ్యాయి. చైర్మన్ పదవులతో పాటు వార్డులు, డివిజన్లలోనూ పలు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 21 శాతానికి పైగా వార్డులు, 12 శాతానికి పైగా డివిజన్లు ఏకగ్రీవమైనట్లు వెల్లడైంది. 13 కార్పొరేషన్ల పరిధిలోని మొత్తం 922 డివిజన్లకు గాను 118 చోట్ల పోటీ లేకుండానే కూటమి అభ్యర్థులు ఎన్నికయ్యారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, ప్రొద్దుటూరు, కమలాపురం, రాయచోటి తదితర ప్రాంతాల్లో చైర్‌పర్సన్ పదవితో పాటు అన్ని వార్డులూ ఏకగ్రీవమైనట్లు సమాచారం. మిగిలిన స్థానాల్లో నవంబర్ 1న ఓటింగ్ జరగనుంది. పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు

రాష్ట్ర ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. నవంబర్ 1వ తేదీన ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఓటింగ్ నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 36,351 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు విధులకు నియమించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, వీడియో చిత్రీకరణతో పాటు వెబ్ పర్యవేక్షణ ద్వారా పరిస్థితులను నిరంతరం గమనించనున్నారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 144వ సెక్షన్ అమలు చేయనున్నారు. ప్రచారం ముగియడంతో అభ్యర్థులు, రాజకీయ పార్టీల దృష్టి ఇప్పుడు పోలింగ్ నిర్వహణపై కేంద్రీకృతమైంది. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నవంబర్ 1న పోలింగ్ పూర్తయిన అనంతరం నవంబర్ 3వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ఏకగ్రీవంగా ఎన్నికైన స్థానాలు మినహా మిగిలిన చోట్ల ఓటర్లు ఇచ్చే తీర్పు ఆ రోజు వెల్లడికానుంది. దీంతో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

అమరావతి, అక్టోబర్ 30 రాజధాని వాయిస్ : :అన్నమయ్య జిల్లా పుంగనూరులో నామినేషన్ల సందర్భంగా జరిగిన ఘర్షణలు, ఉద్రిక్తతల నేపథ్యంలో వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పుంగనూరు పోలీసులు తనపై నమోదు చేసిన 4 కేసులు కొట్టివేయాలని కోరుతూ మిథున్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. అరెస్టు నుంచి రక్షణ కల్పించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. మిథున్‌రెడ్డి వల్ల 30 మంది గాయపడ్డారని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరు వైపులా వాదనలు విన్న ధర్మాసనం.. అరెస్టు నుంచి రక్షణ కల్పించేందుకు నిరాకరించింది. క్వాష్ పిటిషన్లపై విచారణను డిసెంబరు 28కి వాయిదా వేసింది. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా పుంగనూరులో వైకాపా, తెదేపా వర్గాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే.

మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు

వేట పడవలకు బీమాపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి: పవన్ కళ్యాణ్

అమరావతి, రాజధాని వాయిస్ : తీర ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రణాళికలు రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. అర్నబ్ తుపాను ప్రభావం, సహాయక చర్యలపై కాకినాడ జిల్లా యంత్రాంగం, తీర ప్రాంత గ్రామాల ప్రజలతో శుక్రవారం వర్చువల్ సమావేశం నిర్వహించారు. తుపాన్లు వచ్చిన ప్రతిసారీ తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా తీర ప్రాంత ప్రజలకు శాశ్వత రక్షణ కల్పించాలని సూచించారు. వేట పడవలకు బీమా సౌకర్యం కల్పించే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీపావళి తర్వాత మత్స్యకార గ్రామాల్లో స్వయంగా పర్యటించి వారి సమస్యలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తానని తెలిపారు. ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడకు సంబంధించిన డిజైన్, డీపీఆర్ పనులను వేగవంతం చేసి నిర్మాణాన్ని వీలైనంత త్వరగా ప్రారంభించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. కోనపాపపేట వరకు రక్షణ గోడ పొడిగింపు ప్రతిపాదనలకు త్వరగా ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను అలల ధాటికి దెబ్బతిన్న ఉప్పాడ--కాకినాడ బీచ్ రోడ్డును వెంటనే పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలో 92 తీర ప్రాంత ఆవాసాల నుంచి 10 వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి 102 పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం కల్పించిన



అధికారులను పవన్ అభినందించారు. ముంపు ప్రాంతాల్లోని ఇళు ,, పంటలు, పడవలు, వలలు తదితర నష్టాలను త్వరగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. బాధితులకు 25 కిలోల బియ్యం, మత్స్యకారులు, చేనేత కుటుంబాలకు 50 కిలోల బియ్యంతో పాటు పప్పు, వంటనూనె, కూరగాయలు, పంచదార తదితర నిత్యావసర సరుకులు అందించాలని సూచించారు. తుపాను సమయంలో సహాయక చర్యల్లో పాల్గొన్న పోలీసు, రెవెన్యూ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సేవలను ఉప ముఖ్యమంత్రి అభినందించారు.

సీఎం పర్యవేక్షణతో పెను నష్టం తప్పింది: మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి, రాజధాని వాయిస్ : :అర్నబ్ తుపాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను చక్కదిద్దే పనులను ప్రభుత్వం ముమ్మరం చేసింది. మున్సిపాలిటీల పరిధిలో ఈ రాత్రిలోగా 100 శాతం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కోనసీమ జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అమలాపురంలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంలో ఆయన తుపాను నష్టంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అర్నాబ్ తుపాను తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ముందునుంచీ నిరంతరం పర్యవేక్షించడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామని చెప్పారు. మత్స్యకారులను సముద్రంలోకి వెళ్లకుండా ఆపడం వంటి చర్యలు సత్ఫలితాలనిచ్చాయన్నారు. అయితే, విద్యుత్ శాఖకు ఊహించని స్థాయిలో నష్టం వాటిల్లిందని, జిల్లావ్యాప్తంగా సుమారు 8,000 విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, 36 సబ్‌స్టేషన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వివరించారు. పునరుద్ధరణ పనులకు అవసరమైన సిబ్బంది, సామగ్రి అందుబాటులో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయని తెలిపారు. గురువారం క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించిన ముఖ్యమంత్రి... తక్షణమే తెలంగాణ నుంచి 1,000 మంది సిబ్బందిని రప్పించారని చెప్పారు. అలాగే, తమిళనాడు ప్రభుత్వంతో చర్చించి అక్కడి నుంచి కూడా అదనపు సిబ్బందిని రప్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

పోలవరం వద్ద పెరిగిన గోదావరి ప్రవాహం

- 24 గంటల్లో 35 సెంటీమీటర్లు పెరిగిన నీటిమట్టం
- పట్టిసీమ ఎత్తిపోతలు పునఃప్రారంభం
- ప్రస్తుతం పది మోటార్లతో నీటి తరలింపు
- కృష్ణా డెల్టా రైతులకు ఊరట కలిగించే పరిణామం

పోలవరం, రాజధాని వాయిస్ : అర్నబ్ తుపాను అనంతరం పోలవరం వద్ద గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరుగుతోంది. గత 24 గంటల్లో నీటిమట్టం 35 సెంటీమీటర్లు పెరిగినట్లు సమాచారం. తుపాను ప్రభావంతో కురిసిన వర్షాల అనంతరం గోదావరిలోకి నీటి రాక పెరగడంతో పోలవరం పరిసర ప్రాంతాల్లో ప్రవాహం అధికమవుతోంది. నదిలో నీటి మట్టం పెరుగుతుండటం సాగునీటి అవసరాల దృష్ట్యా ప్రాధాన్యం సంతరించుకుంది. గోదావరిలో ప్రవాహం పెరగడంతో పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తరలించే ప్రక్రియను తిరిగి ప్రారంభించారు. ప్రస్తుతం పది మోటార్లను వినియోగిస్తూ నీటిని ఎత్తిపోస్తున్నారు. తుపాను అనంతరం పెరిగిన నీటి లభ్యతను సాగునీటి అవసరాలకు ఉపయోగించుకునే దిశగా ఎత్తిపోతల నిర్వహణ కొనసాగుతోంది. నీటి ప్రవాహానికి అనుగుణంగా మోటార్ల వినియోగాన్ని పెంచే అవకాశాలపై దృష్టి సారించారు.ప్రస్తుతం పనిచేస్తున్న పది మోటార్లకు అదనంగా మరో ఐదు మోటార్లను ప్రారంభిస్తే నీటి తరలింపు సామర్థ్యం మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మొత్తం 15 మోటార్లతో ఎత్తిపోతలు నిర్వహిస్తే కృష్ణా డెల్టాకు మరింత నీరు అందించేందుకు వీలుంటుందని భావిస్తున్నారు. గోదావరిలో అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా సాగునీటి సరఫరాను మెరుగుపరచవచ్చని సాగునీటి రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.కృష్ణా డెల్టాలో సాగు అవసరాల నేపథ్యంలో పట్టిసీమ ద్వారా నీటి తరలింపు కీలకంగా మారింది. గోదావరి నుంచి కృష్ణా నదికి నీటిని మళ్లించడం వల్ల డెల్టా ప్రాంతంలోని రైతులకు సాగునీటి లభ్యత పెరిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం పది మోటార్లతో నీటిని తరలిస్తుండటంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అదనపు మోటార్లు కూడా అందుబాటులోకి వస్తే నీటి సరఫరా మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు. అర్నబ్ తుపాను అనంతరం గోదావరి ప్రవాహం పెరగడం కృష్ణా డెల్టా రైతులకు ఊరటనిచ్చే పరిణామంగా మారింది. అయితే నీటి తరలింపు ఎంత మేరకు కొనసాగుతుంది, అదనపు మోటార్లను ఎప్పుడు ప్రారంభిస్తారనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. గోదావరిలో పెరిగిన నీటి లభ్యతను సద్వినియోగం చేసుకుని సాగునీటి అవసరాలను తీర్చేందుకు సంబంధిత యంత్రాంగం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

'చంద్రబాబు పాలనలో ధరలు చూస్తే షాక్ కొడుతున్నాయి'

తాడేపల్లి, రాజధాని వాయిస్ : ఏపీలో సామాన్యులకు దడ పుట్టిస్తున్న అన్ని రకాల చార్జీలు, ధరల పెరుగుదలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో ప్రస్తుత ధరలు చూస్తే షాక్ కొడుతున్నాయన్నారు. ఏపీలో అంతకంత కూ పెరుగు తున్న ధరలపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఈ మేరకు తమ ప్రభుత్వ హయాంలోని ధరలకు, ప్రస్తుత చంద్రబాబు పాలనలోని ధరలకు మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. 2024లో జగన్ ప్రభుత్వంలో ఉన్న నిత్యావసర వస్తువుల ధరలు.. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వంలోని ధరలను పోలుస్తూ ట్వీట్ చేశారు. "మా హయాంలో సోనామసూరి బియ్యం రూ.1400 ఉంటే.. చంద్రబాబు పాలనలో రూ.2,375కు పెరిగింది. మా హయాంలో పామాయిల్ వంటనూనె రూ.85 ఉంటే.. చంద్రబాబు పాలనలో రూ.165కు పెరిగింది. మా హయాంలో సన్‌ఫ్లవర్ వంటనూనె రూ.110 ఉంటే.. చంద్రబాబు పాలనలో రూ.189కి పెరిగింది. మా హయాంలో కిలో ఉల్లిపాయలు రూ.15 ఉంటే.. చంద్రబాబు పాలనలో రూ.80కి పెరిగింది" అని ఇలా నిత్యావసర వస్తువుల ధరలతో పాటు కరెంట్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు తదితర అన్నీ పెంచేసిన చంద్రబాబు.. ప్రజల వెన్ను విరుస్తున్నారని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ గడువు పొడిగింపు

అమరావతి, రాజధాని వాయిస్ : : ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి పొడిగించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు మరో ఐదు రాష్ట్రాల్లో సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. తాజా నిర్ణయం ప్రకారం నవంబర్ 20వ తేదీ వరకు ఓటర్ల జాబితాలపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. నవంబర్ 30వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. గడువు పొడిగింపుతో ఓటర్లకు తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరింత సమయం లభించనుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 22వ తేదీ వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించాలని నిర్ణయించినట్లు వివరించారు. అక్టోబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే కేంద్ర ఎన్నికల సంఘం తాజా ఉత్తర్వుల నేపథ్యంలో ఈ గడువులో మార్పులు చేసినట్లు వెల్లడించారు.ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు జూలై 1వ తేదీని అర్హత తేదీగా పరిగణించినట్లు వివేక్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాను జూలై 31వ తేదీన ప్రకటించినట్లు వివరించారు. ముసాయిదా జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకునేందుకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఓటరు జాబితాలో అర్హులైన వారి పేర్లు ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 20వ తేదీ వరకు ప్రజలు తమ క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సమర్పించవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు అందిన దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించనున్నారు. ఓటర్లు తమ పేర్లు ముసాయిదా జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, వివరాల్లో తప్పులు గుర్తిస్తే నిర్ణీత గడువులోగా సవరణ కోసం దరఖాస్తు చేసుకోవాలని

సూచించారు.నవంబర్ 20తో అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ ముగిసిన అనంతరం పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి నవంబర్ 30వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు మరో ఐదు రాష్ట్రాల్లోనూ సవరించిన షెడ్యూల్ అమలు కానుంది. ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ ముందుగానే నిర్ధారించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి సరైన వివరాలతో కూడిన ఓటరు జాబితా కీలకమని పేర్కొన్నారు.

ఆర్నబ్ తుపానుతో విద్యుత్ వ్యవస్థకు రూ.4.52 కోట్ల నష్టం

విజయవాడ, రాజధాని వాయిస్ : ఆర్నబ్ తుపాను ప్రభావంతో APCPDCL పరిధిలో విద్యుత్ పంపిణీ వ్యవస్థకు భారీ నష్టం వాటిల్లింది. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు రూ.4.52 కోట్ల నష్టం జరిగినట్లు అధికారులు వెల్లడించారు. తుపాను కారణంగా మొత్తం 1,663 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. వీటిలో 33 కేవీకి చెందిన 125, 11 కేవీకి చెందిన 749, ఎల్‌టీ పరిధిలోని 789 స్తంభాలు ఉన్నాయి.అలాగే 168 సబ్‌స్టేషన్లు, 65 33 కేవీ ఫీడర్లు, 735 11 కేవీ ఫీడర్లు, 280 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. 33 కేవీ విద్యుత్ లైన్లు 15.3 కిలోమీటర్లు, 11 కేవీ లైన్లు 57.05 కిలోమీటర్లు, ఎల్‌టీ లైన్లు 82.07 కిలోమీటర్ల మేర దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు.

పునరుద్ధరణ పనుల్లో 600 మంది సిబ్బంది

విద్యుత్ సరఫరాను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించేందుకు కృష్ణా జిల్లాలో 600 మంది సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాలైన పెడన, మచిలీపట్నం, కృత్తివెన్ను, బంటుమిల్లిలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను APCPDCL సీఎండీ పుల్లారెడ్డి, డైరెక్టర్ (టెక్నికల్) మురళీకృష్ణ యాదవ్ పరిశీలించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన గ్రామాలకు ప్రాధాన్యత క్రమం లో వీలైనంత త్వరగా విద్యుత్ పునరుద్ధరించాలని సీఎండీ అధికారులను ఆదేశించారు. మరమ్మతు పనులను వేగవంతం చేసి ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

జగన్‌కు విమర్శించే నైతిక హక్కు లేదు.. దేవినేని ఉమా తీవ్ర విమర్శలు

గుంటూరు, రాజధాని వాయిస్ : పులివెందులలోనే నామినేషన్లు వేయలేని పరిస్థితిలో ఉన్న వైసీపీ నేత జగన్‌మోహన్‌రెడ్డి 'చొక్కా మడతపెడతా' అంటూ మాట్లాడటం సిగ్గుచేటని మాజీ మంత్రి, టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు విమ ర్శించారు. తాడేపల్లిలోని టీడీపీ కేంద్ర కార్యాల యంలో శు క్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన జగన్ వ్యాఖ్యలపై తీవ్రం గా స్పందించారు. పులివెందులలో 65 ఎంపీటీసీ స్థానాలకు గాను 64 చోట్ల వైసీపీ నామినేషన్లు వేయలేకపోయిందని ఉమా ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా 2,043 ఎంపీటీసీ, 77 జెడ్పీటీసీ స్థానాల్లో వైసీపీ నామినేష న్లు దాఖలు చేయలేకపోయిందన్నారు. "చొక్కా మడతపెట్టాల్సింది ప్రజల మధ్య కాదు.. తాడేపల్లి, ఇడుపులపాయ, బెంగళూరు ప్యాలెస్‌లలో" అని వ్యాఖ్యానించారు. తుపాను సమయంలో అధికారులను బెదిరించేలా జగన్ మాట్లాడటం ఆయన రాజకీయ సంస్కారానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రం విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలకు ధైర్యం చెప్పాల్సిన ప్రతిపక్ష నాయకుడు అధికారుల స్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పరదాలు, షామియానాల చాటున సమీక్షలు చేసిన జగన్‌కు, క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. టీడీపీ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల వల్లే జగన్ పాలనలోనూ రైతులకు నీరు అందిందని పేర్కొన్నారు.

తుపాను బాధితులకు అండగా ప్రభుత్వం

మరోవైపు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తుపాను సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపడుతోందని దేవినేని ఉమా తెలిపారు. సుమారు 40 వేల మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని, 84 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని చెప్పారు. పంట నష్టపరిహారం, నిత్యావసరాల పంపిణీతో పాటు దెబ్బతిన్న ఇళ్లకు తక్షణ సాయం అందిస్తున్నామని వివరించారు. విపత్కర పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని, పింఛన్ల కోసం భారీగా నిధులు ఖర్చు చేశామని తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని దేవినేని ఉమా అన్నారు.

స్థానిక ఎన్నికలు.. బ్యాలెట్ పేపర్ల భద్రతలో ఎలాంటి లోపాలకు తావుండకూడదు: ఏపీ ఎస్ఈసీ

విజయవాడ, అక్టోబరు 30 : స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ల భద్రతలో ఎలాంటి లోపాలకు తావుండకూడదని అధికారులను ఆదేశించారు. ఆయా ఫిర్యాదులపై తక్షణ స్పందన, నిష్పక్షపాత విచారణ తప్పనిసరి అని తేల్చిచెప్పారు. విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి సీడీ ఎమ్‌ఏ డాక్టర్. పి.సంపత్ కుమార్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల పరిశీలకులు, పోలీసు కమిషనర్లు, డీఐజీలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి డాక్టర్ ఏ. మల్లిఖార్జున, ఐజీ బి. రాజకుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, శాంతిభద్రతలు, రాజకీయ పార్టీల నుంచి అందుతున్న ఫిర్యాదులు, తదుపరి విడత ఎన్నికల సన్నద్ధత, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై ఏపీ ఎస్ఈసీ సమీక్షించారు. ఎన్నికల ప్రారంభ దశలో ఏడు జిల్లాల్లో జరిగిన ఘటనలు చోటుచేసుకోవడంతో పలు ఫిర్యాదులు తమకు అందాయని ఏపీ ఎస్ఈసీ చెప్పారు. నామినేషన్ల దాఖలు చేయడానికి ఆటంకాలు కల్పించడం, అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకోవడం, ఎన్నికల సిబ్బందిపై ఒత్తిడి తీసుకురావడం వంటి అంశాలపై ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు.

తుపాను బాధితుల కష్టం తెలుసు.. ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం: సీఎం చంద్రబాబు భరోసా



ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని సూచించారు.

"ప్రకృతి వైపరీత్యాలు మన చేతుల్లో లేవు. కానీ, నష్టం జరిగినప్పుడు బీమా ఉంటే రైతుకు ఆర్థికంగా భరోసా ఉంటుంది. ఇ-పంట విధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీకి అదనంగా బీమా పరిహారం రైతుకు అండగా నిలుస్తుంది" అని వివరించారు.

పంట కాలువల్లో పూడిక కారణంగా నీటి ప్రవాహం సరిగా లేక పంటలు ముంపునకు గురవుతున్నాయని రైతులు సీఎం దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే స్పందించారు. గోదావరి డెల్టా కాలువల ఆధునీకరణకు రూ.3 వేల కోట్లు కేటాయించామని, త్వరలోనే పనులు ప్రారంభించి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. రైతులు ప్రకృతి సేద్యం వైపు దృష్టి సారిస్తే, పంటలకు మంచి డిమాండ్ వస్తుందని, ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు.

నేలకొరిగిన 15 వేల విద్యుత్ స్తంభాలు

తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, ఇది విద్యుత్ సరఫరాకు పెను సవాలుగా మారిందని సీఎం తెలిపారు. "రేపు సాయంత్రానికల్లా రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తాం. తొలుత గృహ అవసరాలకు, ఆ తర్వాత వ్యవసాయానికి విద్యుత్ అందిస్తాం" అని ప్రకటించారు. అవసరమైతే తెలంగాణ నుంచి కూడా అదనపు సిబ్బందిని రప్పించి పనులు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.

పునరుద్ధరణ పనులను స్వయంగా పరిశీలించిన ఆయన, కార్మికులతో కలిసి విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టేందుకు సహకరించి వారిలో స్ఫూర్తి నింపారు. విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందిని, కార్మికులను ముఖ్యమంత్రి అభినందించారు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే 12,500 చెట్లు కూలిపోయాయని, వాటిని తొలగించి రవాణా వ్యవస్థను పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కమ్యూనికేషన్ వ్యవస్థకు అంతరాయం ఏర్పడిందని, వాటిని కూడా త్వరగా పునరుద్ధరిస్తామని తెలిపారు.

షెల్టర్లలో బాధితులకు భరోసా.. మత్స్యకారులకు హామీ

అనంతరం మొగల్తూరు మండలం మాత్రేవు గ్రామంలోని తుపాను పునరావాస కేంద్రాన్ని (షెల్టర్) ముఖ్యమంత్రి సందర్శించారు. గత నాలుగు రోజులుగా అక్కడే ఆశ్రయం పొందుతున్న మహిళలు, వృద్ధులు, చిన్నారులతో మాట్లాడారు. తుపాను తీరం దాటే సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపామని, తీవ్ర భయాందోళనకు గురయ్యామని బాధితులు సీఎంకు వివరించారు.

దీనిపై స్పందించిన చంద్రబాబు, "ప్రభుత్వం ముందుగానే హెచ్చరికలు జారీ చేసి, ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వల్లే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. మీ ప్రాణాలకు మాది భరోసా" అని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వశిష్ట గోదావరి ముఖద్వారం వద్ద పూడిక సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల వేటకు వెళ్లడం కష్టంగా మారిందని మత్స్యకారులు సీఎం దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఆయన, సముద్ర ముఖద్వారం వద్ద పూడికను తొలగించి, మత్స్యకారులు సులభంగా వేట సాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

రూ.4,600 కోట్ల నష్టం.. కేంద్ర బృందం పర్యటన

షెల్టర్ సందర్శన అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. 'అర్నబ్' తుపాను ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించానని, ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలు సత్ఫలితాలనిచ్చాయని అన్నారు. "రాత్రంతా సమీక్షలు నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేశాం. గతంతో పోలిస్తే ప్రాణ నష్టాన్ని భారీగా తగ్గించగలిగాం. అయినప్పటికీ, దురదృష్టవశాత్తూ ఏడుగురు మరణించడం బాధాకరం" అని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించామని తెలిపారు. తుపాను వల్ల ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రానికి రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లిందని, ఈ మేరకు కేంద్రానికి నివేదిక పంపామని చెప్పారు. పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేసి మరో నివేదిక అందిస్తామని, నష్ట తీవ్రతను పరిశీలించేందుకు కేంద్ర బృందం కూడా రాష్ట్రంలో పర్యటిస్తోందని వెల్లడించారు.

బాధితులకు నిత్యావసరాలు, రైతులకు నిధులు

తుపాను కష్టకాలంలోనూ రైతులకు అండగా నిలుస్తూ, పీఎం కిసాన్--అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులను శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ చేశామని సీఎం ప్రకటించారు. తుపాను బాధిత కుటుంబాలకు బియ్యంతో పాటు కందిపప్పు, వంటనూనె, బంగాళదుంపలు వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సహాయక శిబిరాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ అందేలా చర్యలు తీసుకున్నామని, తుపాను వల్ల నష్టపోయిన చిట్టచివరి వ్యక్తికి కూడా న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం బాధితులకు ఆయన స్వయంగా రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

గుంటూరు, రాజధాని వాయిస్ : : గుంటూరు నగరపాలక సంస్థ, తెనాలి మున్సిపాలిటీల్లో నవంబర్ 1న నిర్వహించనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు గుంటూరులో 596, తెనాలిలో 185 చొప్పున మొత్తం 781 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రెండు ప్రాంతాల్లో కలిపి 5,699 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని, 7.75 లక్షలకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని వివరించారు. అక్టోబర్ 31న ఎన్నికల సామగ్రి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఎన్నికల సామగ్రిని నిర్ణీత సమయంలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి విధులు కేటాయించి, ఎన్నికల ప్రక్రియపై అవసరమైన సూచనలు అందించినట్లు వివరించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు సిబ్బందితో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సాయికాంత్ వర్మ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, నిఘా ఏర్పాట్లు కల్పించినట్లు వెల్లడించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నవంబర్ 1న పోలింగ్ నిర్వహించిన అనంతరం నవంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇదే సమయంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 5న, ఓట్ల లెక్కింపు నవంబర్ 7న నిర్వహించనున్నట్లు వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా తేదీలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఏర్పాట్లు కొనసాగిస్తున్నారని తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థ, తెనాలి మున్సిపాలిటీల పరిధిలోని ఓటర్లందరూ నవంబర్ 1న తప్పనిసరిగా పోలింగ్‌లో పాల్గొనాలని కలెక్టర్ సాయికాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అధికారులకు సహకరించాలని కోరారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

విజయనగరం, రాజధాని వాయిస్ : : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు సంయుక్తంగా ఎన్నికల కార్యాచరణపై చర్చించారు. విజయనగరంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిమిడి నాగార్జున, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, విజయనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి పాలవలస యశస్వి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, భవిష్యత్ ప్రణాళికలు, పార్టీ శ్రేణులకు ఇవ్వాల్సిన సూచనలపై వారు చర్చించారు. ఎన్నికల సమయంలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని నేతలు సూచించారు. కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు చురుగ్గా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని పొందేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో ఐక్యత, సమన్వయం కీలకమని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలను వివరించాలని, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కూటమి నాయకులు అందుబాటులో ఉండాలని, ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. కూటమి పార్టీల మధ్య ఐక్యతే ప్రధాన బలమని, నాయకులు, కార్యకర్తలు ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు సమష్టి కృషి అవసరమని అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఎలాంటి సమన్వయ లోపాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలను అమలు చేయాలని సూచించారు. నవంబర్ 1వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ప్రజలు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైన హక్కు అని, ప్రతి ఓటరు బాధ్యతగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. కూటమి ఐక్యతను కొనసాగిస్తూ ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు.

మున్సిపల్ ఎన్నికల ప్రచార గడువు ముగిసింది

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు: ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు, రాజధాని వాయిస్ :: మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ప్రచార గడువు ముగిసిందని గుంటూ రు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సాయంత్రం 5 గంటల తర్వాత మైకులు, లౌడ్‌స్పీకర్ల ద్వారా ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదని స్పష్టం చేశారు. ప్రచార గడువు ముగిసిన అనంతరం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధన లను ఎస్పీ వివరించారు. ప్రచార గడువు ముగిసిన తర్వాత మైకులు, లౌడ్‌స్పీకర్ల ద్వారా ప్రచారం నిర్వహించరాదని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ప్రతి రాజకీయ పార్టీ, అభ్యర్థి తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రచార గడువు అనంతర ం ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లే సమయంలో కూడా ఎన్నికల నిబంధన లను ఉల్లంఘించరాదని ఎస్పీ తెలిపారు. ఎక్కువ మంది ఒకే చోట గుమికూడడం, గుంపులుగా తిరగడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనల కు అనుగుణంగా మాత్రమే వ్యవహరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఓటర్లను ప్రలోభపెడితే కఠిన చర్యలు

ఓటర్లను ప్రభావితం చేసే ఉద్దేశంతో నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం లేదా ఎలాంటి ప్రలోభాలకు గురిచేయడం నేరమని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం లేదా ఇతర వస్తువుల పంపిణీ జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బయటి వ్యక్తులు పట్టణాల్లో ఉండరాదు

గుంటూరు నగరపాలక సంస్థ, తెనాలి మున్సిపాలిటీ పరిధుల్లో ఎన్నికలతో సంబంధం లేని బయటి వ్యక్తులు ఉండకూడదని ఎస్పీ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేలా ఎలాంటి అనధికారిక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు.

సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలి

ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు లేదా అపోహలు ఉంటే పోలీసు అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలని ఎస్పీ సూచించారు. ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదని, సమస్యలను శాంతియుతంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి మద్దతుదారులు పరస్పరం సంయమనం పాటించాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల సమయం లో ఎలాంటి ఘర్షణలకు, అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

ప్రశాంత ఎన్నికలకు పటిష్ట భద్రత

గుంటూరు, తెనాలి పట్టణాల్లో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి మద్దతుదారులు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నెల్లిమర్లలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

నెల్లిమర్ల, రాజధాని వాయిస్ : నెల్లిమర్ల నగర పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎనిమిదో వార్డులో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే లోకం మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి బైరెడ్డి అనురాధతో పాటు, భారతీయ జనతా పార్టీ తరఫున కూటమి చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మైపాడ ప్రసాద్‌కు మద్దతుగా ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. వార్డులోని ఓటర్లను నేరుగా కలుసుకుని అభ్యర్థులను పరిచయం చేశారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే లోకం మాధవి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధుల ఎంపిక ద్వారా వార్డు అభివృద్ధికి అవకాశాలు కల్పించుకోవాలని సూచించారు. వార్డు ప్రజలతో మమేకమవుతూ అభ్యర్థుల తరఫున మద్దతు కోరారు. జనసేన పార్టీ అభ్యర్థి బైరెడ్డి అనురాధకు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. వార్డు అభివృద్ధికి ఆమెకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కూటమి తరఫున చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మైపాడ ప్రసాద్‌కు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇద్దరు అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లకు ఎన్నికల విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల తరఫున నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారం కొనసాగిస్తున్నా రు. వార్డులవారీగా ఓటర్లను కలుసుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాల ను వివరించడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారంపై అభ్యర్థుల హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. నెల్లిమర్ల ఎనిమిదో వార్డులోనూ ఎమ్మెల్యే పర్యటనతో ఎన్నికల ప్రచారం కొనసాగింది. ప్రచార కార్యక్రమంలో జనసేన, భారతీయ జనతా పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వార్డు ప్రజలను కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థుల ఎన్నికల గుర్తులను ప్రజలకు వివరించి, గాజు గ్లాసు, కమలం గుర్తులపై ఓటు వేయాలని ఎమ్మెల్యే లోకం మాధవి విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల కేంద్రాల్లో వాటర్‌ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలి

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులకు కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ ఆదేశం

గుంటూరు, రాజధాని వాయిస్ : ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాల్లో వాటర్‌ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. భారీ వర్షాల కారణంగా ఎన్నికల సామగ్రి తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల్లో ఎక్కడా నీటి లీకేజీలు లేకుండా చూడాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, వెబ్‌కాస్టింగ్, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎన్నికల విధులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

వర్షాలపై ముందస్తు అప్రమత్తత

భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన ప్రాంతాల్లో ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాల ప్రభావంపై రైతులకు ముందస్తు సమాచారం, సూచనలు అందించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమాచారం, సహాయం కోసం ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 0863-2234014 నంబర్‌ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, సాధారణ పరిశీలకులు వీరబ్రహ్మయ్య,

కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పట్టాభిరామ్ ఇంటింటి ప్రచారం

విజయవాడ, రాజధాని వాయిస్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో పోటీచేసే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ నగరంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. గడప గడపకు వెళ్లి కరపత్రాలు పంచి, జనసేన మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణతో పాటు కార్పోరేటర్లుగా పోటీచేసే కూటమి అభ్యర్థులను గెలిపించ మని స్థానిక ప్రజలను కోరారు. వీధుల్లో కనిపించిన వారందరితో పాటు పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా పలకరించి, ప్రచార కరపత్రాలు అందజేసి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయమని అభ్యర్థించారు. 30, 43, 44, 45 డివిజన్లలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా దూదేకుల సంక్షేమ, అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరాతోపాటు కూటమి తరఫున కార్పోరేటర్లుగా పోటీ చేసే అభ్యర్థులు, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అభ్యర్థుల ఫొటోలు, ఎన్నికల గుర్తుల ప్లకార్డులు, పార్టీల జెండాలు పట్టుకుని నాయకులు, కార్యకర్తలు కూటమి అభ్యర్థులను గెలిపించమని నినాదాలు చేసుకుంటూ విస్తృతంగా ప్రచారం చేశారు

ఎన్నికల అక్రమాలపై పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు నిఘా.. ఓటర్లకు నగదు పంపిణీని అడ్డుకున్న పోలీసులు!

బ్రాడీపేటలో తనిఖీలు.. ముగ్గురు వ్యక్తులు అదుపులోకి, రూ.64 వేల నగదు, ఓటర్ల జాబితా స్వాధీనం

గుంటూరు,రాజధాని వాయిస్ : ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల ను ప్రలోభాలకు గురిచేసే చర్యలపై పట్టాభిపురం పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, పోలీసు సిబ్బందితో ఎన్నికల అక్రమాల నియంత్రణపై దృష్టి సారించారు. బ్రాడీపేట 1/20 ప్రాంతంలో ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్నారనే సమాచా రంతో పోలీసులు చర్యలు చేపట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 41వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఈచంపాటి సుజాత తరఫున నగదు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలపై మోతుకూరి వెంకటరత్నం, మాదాసు భాగ్యరావు, దొప్పలగూడి నరసింహారావు అనే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.64 వేల నగదుతో పాటు ఓటర్ల జాబితాను స్వాధీనం చేసుకున్నారు. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు, ఎస్ఐ అబ్రహం ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేస్తున్నారు..

అన్నదాత సుఖీభవకు, పెన్షన్లకు ఒకేరోజు రూ.5,825 కోట్లు అందజేత

నరసరావుపేట, రాజధాని వాయిస్ : : ట్రిపుల్ సర్కార్ తో స్థానిక సంస్థలు మరింత అభివృద్ధి చెందుతాయని, మున్సిపల్ ఓటర్లు తమ రెండు ఓట్లను కూటమి అభ్యర్థులకు వేయాలని జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ జానీ సైదా పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధులను, పెన్షన్ల కోసం ఒక్కరోజే రూ.5,825 కోట్లను లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం అందజేసిందన్నారు. రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ ఈ ఏడాది రెండో విడత అన్నదాత - పీఎం కిసాన్ నిధులను అందజేస్తున్నామన్నారు. రెండో విడతగా రూ.7 వేల చొప్పున్న రైతుల ఖాతాల్లో రూ.3,125.47 కోట్లను జమ చేశామన్నారు. ఇప్పటికే మొదటి విడతగా ఈ ఏడాది జూన్ లో రూ.7 వేల చొప్పున అన్నదాత బ్యాంకు ఖాతాల్లో వేశామన్నారు. తమది రైతు పక్షపాతి ప్రభుత్వమన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో గతంలో రాష్ట్రంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి జరుగుతోందని జానీ సైదా తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తే..రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటవుతుందన్నారు. దీనివల్ల స్థానిక సంస్థల్లో మరింత అభివృద్ధి చేపట్టడానికి వీలుకలుగుతుందన్నారు. జిల్లాలో మున్సిపాల్టీ ప్రజలంతా అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు తమకు ఉండే రెండు ఓట్లను కూటమి అభ్యర్థులకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదు మంత్రి సవిత

పెనుకొండ/శ్రీసత్యసాయి అక్టోబర్ 30 రాజధాని వాయిస్ : ప్రకృతి విపత్తుల సమయంలో రేయింబవళ్లు శ్రమించే సీఎం చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు మాజీ సీఎం జగన్‌కు లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత విమర్శించారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్రం లో సంక్షేమాన్ని, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందని, ఇందులో భాగంగానే అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ రెండో విడత నిధులతో పాటు పెన్షన్ల కోసం ఒకే రోజు రూ.5,825 కోట్లను లబ్ధిదారులకు అందజేసినట్లు వెల్లడించారు. గతంలో విజయవాడ వరదల సమయంలో సీఎం చంద్రబాబు కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలు పర్యవేక్షించగా, జగన్ మాత్రం ఐమ్యాక్స్ థియేటర్లలో సినిమాలు చూస్తూ ఎంజాయ్ చేశారని ఎద్దేవా చేశారు. గతంలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకు పోయి 42 మంది మృతి చెందినా నాటి సీఎం జగన్ కనీసం వారిని పరామర్శించని నిర్లక్ష్యపు చరిత్ర ఆయనదని, మోకాళ్లోతు బురదలో, నీటిలో నడుస్తూ రైతులకు అండగా నిలిచే చంద్రబాబును విమర్శించే అర్హత ఆయనకు అసలు లేదన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌తో పాటు స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థులు గెలిస్తే ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌తో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని, పెనుకొండ మున్సిపాలిటీలో టీడీపీ అభ్యర్థి త్రివేంద్ర నాయుడును, ఇతర కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను బలపరచాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

మున్సిపల్ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం పగడ్బంధీ ఏర్పాట్లు

శాంతిభద్రతల నడుమ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ముమ్మర చర్యలు

జిల్లాలోని వినుకొండ , చిలకలూరిపేట, మాచెర్ల. సత్తెనపల్లి నాలుగు మున్సిపాలిటీల్లో నవంబర్ 1న పోలింగ్

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కృతిక శుక్ల

నరసరావుపేట. అక్టోబర్ 30 రాజధాని వాయిస్ : పల్నాడు జిల్లాలోని 4 మున్సిపాలిటీలకు నవంబర్ 1వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది నియామకం, భద్రతా చర్యలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు,సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణి సన్నద్ధత పైన ఒక ప్రకటన విడుదల చేసారు

పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

జిల్లాలోని 4 మున్సిపాలిటీ పరిధిలో 118 పోలింగ్ లొకేషన్లు లో 308 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, 1840 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.పోలింగ్ సిబ్బందికి 3 విడతల్లో శిక్షణ పూర్తిచేయటం జరిగింది. శుక్రవారం మూడవ ర్యాండమైజషన్ నిర్వహించారు . అక్టోబర్ 31న ఎన్నికల సామగ్రిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా లో మొత్తం 156 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వివరించారు.జిల్లాలో 398 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో పోటీచేయనున్నారు.

2,28,456 మంది ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు

వినుకొండ మున్సిపాలిటీలో 47,186 మంది ఓటర్లు .సత్తెనపల్లి 48196 మంది ,మాచర్ల 46,520,చిలకలురిపేట 86554 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ ఇప్పటిఓవరకు 172296 అనగా 75.42 శాతం పంపిణీ పూర్తిచేయటం జరిగింది.మిగిలినవి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లుగా తెలిపారు.

నవంబర్ 3న మున్సిపల్ ఓట్ల లెక్కింపు

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 3వ తేదీన నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. వినుకొండలో లొయోల హైస్కూల్ లో రిసెప్షన్ కేంద్రం ,స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను, పోలింగ్ మెటీరియల్ పంపిణి కేంద్రం నిర్మల హై స్కూల్ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సత్తెనపల్లి మున్సిపాలిటీ లోరిసెప్షన్ కేంద్రం ,స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను,పోలింగ్ మెటీరియల్ పంపిణి కేంద్రం హోలీ ఫామిలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. మాచెర్ల మున్సిపాలిటీ లోరిసెప్షన్ కేంద్రం ,స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను,పోలింగ్ మెటీరియల్ పంపిణి కేంద్రం కిడ్స్ పాఠశాల ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.చిలకలూరిపేట మున్సిపాలిటీ లోరిసెప్షన్ కేంద్రం ,స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను,పోలింగ్ మెటీరియల్ పంపిణి ఏ ఎం జి జూనియర్ కాలేజ్ లో ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు

ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని మండలాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

పటిష్ట భద్రతా చర్యలు

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమస్యాత్మక 117, అతి సమస్యాత్మక 95 పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల భద్రత కోసం పోలీసు సిబ్బందిని విధుల్లో నియమిస్తున్నట్లు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, నిఘా బృందాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలంప్రజలందరూ ఎన్నికల్లో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరారు.

నిలబడండి... గెలవండి

మాచర్ల అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి పిలుపు

ప్రజాక్షేత్రంలో అంకితభావంతో ముందుకు సాగాలని దిశానిర్దేశం

గడపగడపకు ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన

మాచర్ల.అక్టోబర్ 30 రాజధాని వాయిస్ : మాచర్ల పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. వైయస్సార్‌సీపీ తరఫున నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిపి, పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన నేపథ్యంలో ఆయన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాచర్ల మున్సిపల్ చైర్మన్ స్థానానికి మరియు వివిధ వార్డుల నుంచి పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పోరులో విజయం మనలనే వరించాలని ఆకాంక్షించారు. తాము చేపడుతున్న గడపగడపకు ప్రచారం కార్యక్రమా నికి ప్రజల నుంచి ఎంతో ఆదరణ లభిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యయుతంగా సాగుతున్న ఈ ప్రచార పర్వంలో అభ్యర్థులు ఎలాంటి ఒత్తిళ్లకు తలవంచకుండా, ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఎప్పుడూ నిజాయితీకే పట్టం కడతారని, క్లిష్ట సమయాల్లో పార్టీ కోసం నిలబడిన ప్రతి ఒక్క నాయకుడిని, కార్యకర్తను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటుందని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భరోసానిచ్చారు.

శ్రీ కపోతేశ్వరస్వామిని దర్శించుకున్న జడ్పీటీసీ అభ్యర్థి సరోజ

నకరికల్లు.అక్టోబర్ 30 రాజధాని వాయిస్ : మండల పరిధిలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా జెడ్పీటీసీ అభ్యర్థి నాగోతు వెంకటలక్ష్మి సరోజ విస్తృతంగా పర్యటించారు. ప్రచారంలో భాగంగా ఆమె తొలుత చేజర్ల గ్రామంలో వేంచేసియున్న ప్రసిద్ధ శ్రీ కపోతేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం ఆమె చేజర్ల, కుంకులగుంట గ్రామాల్లో ఎన్నికల నియమావళికి కట్టుబడి, ప్రజాస్వామ్యబద్ధంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా కలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి నాగోతు శౌరయ్య, టీడీపీ నాయకులు బాజీ చౌదరితో పాటు కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల జడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా డాక్టర్ వున్నం దీపిక ముమ్మర ప్రచారం

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంతోనే అభివృద్ధి కూటమి నేతలు

సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం

పిడుగురాళ్ల.అక్టోబర్ 30 రాజధాని వాయిస్ : పిడుగురాళ్ల మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన డాక్టర్ వున్నం దీపిక నాగమల్లికార్జునరావు ఎన్నికల ప్రచారాన్ని తీవ్రతరం చేశారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల సంయుక్త బలపరిచిన అభ్యర్థిగా ఆమె ప్రతి గ్రామంలోనూ ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.ఈ ప్రచారంలో భాగంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కూటమి అభ్యర్థికి మద్దతుగా ప్రచారంలో పాల్గొని ఓటర్లను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మనిషికి ఆరోగ్యం ఎంత ముఖ్యమో, గ్రామాల అభివృద్ధి కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారమవ్వాలంటే పల్లెలు సర్వతోముఖాభివృద్ధి చెందాలని, అందుకోసం కూటమి అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు.వైద్యురాలిగా ప్రజలకు సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ వున్నం దీపిక ఇప్పుడు ప్రజాసేవను మరింత విస్తృతం చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారని నాయకులు తెలిపారు. ఆమెను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గంలో సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా అమలవుతాయని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలని, అభివృద్ధికి చిరునామాగా నిలిచే కూటమి అభ్యర్థికి అమూల్యమైన ఓటు వేసి సైకిల్ గుర్తును గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

మాచర్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారం

అభివృద్ధికి కూటమి విజయమే సోపానం - జూలకంటి, డొక్కా

మాచర్ల 22వ వార్డు అభ్యర్థి పేరువాళ్ళ పుల్లారావు గెలుపు కోరుతూ ఎమ్మెల్యే జూలకంటి, సుష్మా రెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న టీడీపీ శ్రేణులు

మాచర్ల 27వ వార్డు బీజేపీ కూటమి అభ్యర్థి మారం వంశీకృష్ణ విజయం కోసం ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న కూటమి శ్రేణులు

మాచర్ల.అక్టోబర్ 30 రాజధాని వాయిస్ :మున్సిపాలిటీ పరిధిలో సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తున్న ఎన్నికల ప్రచారం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్‌లు మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. కూటమి పార్టీల చైర్‌పర్సన్ అభ్యర్థి యెనుముల సుష్మా కేశవరె డ్డితో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షి స్తూ వారు ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో యువ నేత జూలకంటి గౌతమ్ రెడ్డి, మహిళా నాయకురాలు శోభారాణి జూలకంటి కూడా పాల్గొని ఓటర్లను కలిసి మద్దతు కోరారు. కూటమి ప్రభుత్వ హయాంలో అందుతున్న సంక్షేమ ఫలాలను, జరుగుతున్న అభివృద్ధిని ఈ సందర్భంగా వారు ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థుల విజయం ద్వారా స్థానిక అభివృద్ధికి పట్టాభిషేకం జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు.ఈ చివరి రోజు ప్రచార కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు యాగంటి మల్లాకార్జునరావు, యెనుముల కేశవరెడ్డి, రాజబోయిన మధు, కళ్లం రామాంజిరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, కొమెర దుర్గారావు, కొమెర అనంత రాములు, వజ్రం నాయక్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

25 వ వార్డు నందు ఎమ్మెల్యే జూలకంటి మరియు కేశవరెడ్డి కౌన్సిలర్ అభ్యర్థి కొమెర లక్ష్మి సుడిగాలి పర్యటన..

మాచర్ల.అక్టోబర్ 30 రాజధాని వాయిస్ : పట్టణంలో పురపాలక ఎన్నికల నిమిత్తం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, మరియు చైర్ పర్సన్ అభ్యర్థి సుష్మ కేశవరెడ్డి,25 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొమెర లక్ష్మి, వార్డులో విస్తృతంగా పర్యటించారు. వార్డులో పతి గడపకు చేరుకొని మొదటిగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియజేశారు. అనంతరం జరగబోయే పురపాలక ఎన్నికలలో ఆదరిస్తే వార్డు అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఇంకా ఏదైనా సమస్యలను మా వద్దకు తీసుకొస్తే తక్షణమే మేము స్పందించి న్యాయం చేస్తామని, వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com